# ఈడూ-జోడూ



శివాలయంలో రుద్రయాగం మొదలై నాలుగు రోజులు కావస్తూంది. చుట్టుపక్కల వూళ్ళ నుంచి జనం తండోపతండాలుగా వచ్చి వెళ్ళుతున్నారు. ఆంధ్రదేశం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పండితులు సమర్థంగా యాగనిర్వహణ చేస్తున్నారు. పందిరి నిండా క్రిక్కిరిసి కూర్చున్న జనానికి వాళ్ళ మంత్రాలుకానీ, వాటి అర్థాలుకానీ ఒక్క ముక్కా అర్థం కాకపోయినా చాలా తన్మయంలో తిలకిస్తున్నారు.

బామ్మగారు చటుక్కున ఇహలోకంలోనికి వచ్చి, తలమీద పంచ సవరించుకొని లేచి నిలబడి చేతి సంచీ దులిపి పదిలంగా మడత పెట్టి, మెల్లిగా నడుస్తూ యాగశాల దాటి ఇవతలకి వచ్చేరు. ఎండ చూడగానే కళ్ళు బైర్లు కమ్మి చుట్టూ చీకటి ఆవహించింది. పక్కనున్న గుంజ వానుకుని ఒక్క క్షణం కళ్ళు మూసుకుని నిలబడి కాస్త సర్దుకొనగానే మెట్లు దిగి మెల్లగా జనాన్ని తప్పించుకొంటూ కోవెల ఆవరణలోకి వచ్చేరు. ఒళ్ళు తూలుతూంది. అరవై ఆరేళ్ళ దేహం ముడతలుపడి, నడ్డి వంగిపోయి, చూపు సరిగా ఆనకపోయినా, అలవాటుగా నడుచుకొని వస్తూ గేటు దాటి గోడ వారగా కుప్ప పోసి ఉన్న జోళ్ళను యథాలాపంగా చూసేసరికి చటుక్కున జ్ఞప్తికొచ్చేయి తన కొత్త చెప్పులు!

'సయం ... మరిచిపోయేను గాను' అనుకొని అటుగా నడిచి ఆ కుప్పలో తన చెప్పుల కోసం వంగి కళ్ళకి చెయ్యడ్డు పెట్టుకొని వెతికేరు. వూహూ. లాభం లేకపోయింది. సుమారు పాతిక, ముప్ఫై జతల జోళ్ళు కుప్పగా ఒకదాని మీద ఒకటి పడి కలిసిపోయి ఉన్న ఆ జోళ్ళలో తనవి గుర్తించడం కష్టమయింది. ఆ రోజు ఏకాదశి కావడంతో ప్రొద్దుటి నుండి ఉపవాసంతో ఉందావిడ. చేతి సంచీలో రెండరటి పళ్ళు వేసుకుని ప్రొద్దుటే గుడికి వచ్చేసిందావిడ. మధ్యాహ్నం ఆ పళ్ళే తిని అక్కడే ఉండిపోయింది. 'మూడు గంటల్లోపు తప్పక వచ్చేయి మనీ, మాటినీకి వెళ్ళాలనీ చెప్పింది మనమరాలు రాజ్యం. సరే, ఇంటికి పోయి కాస్త కాఫీచుక్కయినా తాగి మళ్ళీ అది రాగానే సాయంత్రం ఏడు గంటలకి స్వామి దివ్యానందం గారి ఉపన్యాసానికి రావచ్చునని ఇలా వస్తే చెప్పులు కాస్తా కనబడవు. అసలే ఏకాదశి. అందరి కాళ్ళవీ ముట్టుకొని ఎలా వెదకడం? వదిలిపోదామంటే సరికొత్తవి! అసలా భడవ రాజ్యాన్ననాలి. 'అదే బామ్మా! అసలే ఎండాకాలం. నువ్విలా రోజూ ఈ ఎండలో గుడికంటూ వెళ్ళి కాళ్ళు కాల్చుకోక పోతే చెప్పులు కొనుక్కో కూడదూ? నీ మడికి తక్కువా?' అంటూ బలవంతంగా కొనిపించింది. 'అలవాటు లేదే' అని ఎంత చెప్పినా వింటేనా? 'అదే అలవాటయిపోతుంది నాలుగు రోజులు వేసుకెళ్ళితే' అని కొని తెచ్చేసింది. నిజం చెప్పద్దూ? మొదట మొగమాటానికి వద్దన్నా నిజంగా నెత్తి మాడే ఎండలో వెళ్ళడమంటే కాళ్ళు చిరచిరలాడిపోయేవి. 'దిక్కుమాలిన తారు రోడ్లు రాబట్టిగానీ మా

భాగవతుల గాయత్రి

రామతీర్థ్
బ్రహ్మీ ఆయిల్ రిజిస్టర్ నెం. 1



ఆరోగ్యం చిందే జుట్టు కోసం

మీ జుట్టును ఆరోగ్యవంతంగా పెరిగేలా, జీవం తొణికిసలాడేలా, అందంగా ఉంచుకోండి. రామతీర్థ్ బ్రహ్మీ తైలాన్ని క్రమం తప్పకుండా వాడటం ద్వారా. ఈ తైలం వంటికి మర్దించడానికి కూడా ఎంతో ఉపయోగం!

శ్రీ రామతీర్థ్ యోగాశ్రమ్
దాదర్ (సెంట్రల్ రైల్వే) బొంబాయి-14 ఫోన్ : 442899

TEL.



FOR A BRIGHT CAREER

**Radio - TV - Tape Recorder**
(evening) 6 months

**Refrigeration-Air Conditioning**
(full time) 3 1/2 months

**Electrician / Wiremen.**
(full time) 4 months

Suitable for matriculate or non-matriculate with good English. Become economically independent by learning a technical trade like many others who made their way through Datamatics way.

HOSTEL ACCOMMODATION AVAILABLE
All Courses commence from 11 July

dc Datamatics corporation
Liberty Buildings, Bashirbagh, Hyderabad.



చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది
చర్మ వైద్యులు మరియు సౌందర్య సలహాదారులచే ఆమోదించబడింది.




అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పై పై మెరుపు కలిగిస్తుంది. శుభ్రపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్, మొటిమలు, ముడుతలు, మచ్చలను సాఫీచేసి జారిపోయిన చర్మానికి నవ్యరూపం ఇస్తుంది.

ఫ్లోరోజోన్
కాన్సెంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజీనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది

national-893 Tel


కాలంలో ఇంతకి పదింతలు హోటల్లో, దొడ్లలో తిరగలేదూ? అంతా మాయకాలం! ముసలిదేహం కాస్త సుఖానికి కక్కుర్తి పడి కొనుక్కుంది. సరే. ఇప్పుడు వాటిని వెతకడ మెలా?' అలా కాస్సేపు నిలబడి, అక్కడే కర్పూరం, పూదొత్తులూ అమ్ము కుంటున్న పిల్లని కేకేసి పిలిచింది.

"నీకు పదిపైసలిస్తాను. కాస్త నా చెప్పులు వెతికిపెట్టు, తల్లీ! కళ్ళు ఆని చావవు" అంది బ్రతిమాలుతూన్న ధోరణిలో.

"అట్టాగే, బామ్మగారూ... ఏ రంగువి?" అంది చేతిలో పళ్ళెం గట్టుమీద పెడుతూ. జోళ్ళ మధ్యకి దూకింది, యుద్ధరంగంలో అభిమన్యుడులా.

"నీలంవే. 'అవ్వాయి' చెప్పు అంటారు చూడు. అవీ! దారం కట్టి ఉంటుంది చూడు. కాలు జారి పోతూ ఉంటే పొద్దుటే దారం ముక్క చుట్టేను బొటన వేలు దగ్గిర" అంది గుర్తుగా.

అన్ని చెప్పులూ కిందనుంచి మీదకీ, మీద నుంచి కిందికీ నాలుగు సార్లు తిరగేసి మరగేసి చూసింది కానీ వాటిలో నీలం రంగు దారం కట్టిన 'అవ్వాయి' చెప్పులు దొరకలే దా పిల్లకు.

"లేవండీ. నా డబ్బులు నాకు పడేయండి. బేరాలు పోతన్నాయి" అంది జోళ్ళలోంచి ఇవతలి కొస్తూ కర్పూరం పిల్ల.

"ఓసి గుంట ముండా! జోళ్ళు లేక ఎక్కడికి పోతాయే? దొరికితే ఇస్తానన్నాను కానీ వూరికే ఎందు కివ్వాలి నీకు! సరిగ్గా చూడు" అంది ఆదేశిస్తూ.

"ముండా గిండా అనబోకండి. ఏదో పెద్దోరు గదా అని ఎతికినాను. నే పోతన్నాను. నా కాటి అవతల బేరాలు ఎలిపోతన్నాయ్" అంటూ పళ్ళెం చేతబట్టి వెళ్ళి పోయిం దా బాలిక.

'అయ్యో, నా రాతా! నిన్న గాక మొన్న కొనుక్కున్నవి! ఇవాళే వీధిలోకి వేసుకొచ్చాను. ఏ దరిద్రపు వెధవ పాలబడ్డాయో! పన్నెండు రూపాయలు పోసి కొన్నాను. శివ శివా! నా జోళ్ళు దొరికితే రేపు నీ గుడి కొచ్చినప్పుడు కొబ్బరికాయ కొడతాను, తండ్రీ' అంటూ సణిగి ఏకాదశి మాట మరిచిపోయి అక్కడే ఆ జోళ్ళ కుప్ప ముందే గొంతికిలా కూర్చుని ఒక్కొక్క జతా లాగి పరిశీలించడం మొదలు పెట్టింది. వచ్చే పోయే వాళ్ళు బామ్మగారి మీంచే వాళ్ళవి తీసుకోవ టం, విసరడం మొదలు పెట్టేసరికి విసుగెత్తి లేచి నిలబడ్డదామె. ఎవరో ఎరిగిన వ్యూహం అటు వచ్చారు.

"ఏం వెతుకుతారు, పిన్నిగారూ? పోయినవి మరి దొరకవు. నా విలాగే మొన్న మా 'విస్సి' పెళ్ళిలో ఎవరో కొట్టేశారు. మళ్ళీ కొనుక్కున్నా. అందుకే మళ్ళీ పోతాయని వేసుకురాలే. నడవండి. మా వీధి వేపే నే వెళ్ళేది. అయినా కలికాలం! దేవికీ రక్షణ లేదు కదుటండీ" అంటూ ప్రవాహంలా సాగిపోతున్న ఆమెతో నడవక తప్పింది కాదు బామ్మ గారికి. తోవంతా మనసులో దుఃఖ పడుతూనే ఉంది. 'కొనక కొనక ఈ అరవై ఆరేళ్ళ ప్రాయానికి ముచ్చట పడి కాళ్ళకి చెప్పులు కొనుక్కుంటే అవవే పట్టుకు పోవాలా ముదనష్టపు దొంగవెధవ! వాడికి మాత్రం కలిసి వస్తుందా? దొంగ సొమ్ము తింటే అడవులు పట్టిపోడూ? ఇంటికి వెళ్ళి దానితో చెపితే అది మరీ ఆట లాడిస్తుంది, "చిన్న పిల్లలా చెప్పులు

పోరేసు కొచ్చావేమిటి, బామ్మా" అంటూ. సరే, ప్రొప్తం లేదు. పోయాంయి. దానికేం కానీ అసలు విషయం మరిచి పోయింది తను ఈ జోళ్ళ గొడవలో పడి. అటు నించి అటు ఒకసారి శాస్త్రులుగారిని కలిసి మొన్నటి అమలాపురం వాళ్ళు ఏమన్నారో కనుక్కోమందా మనుకుంది. ఇటే వచ్చేసింది. దానికి ఆ సంబంధమే ఖాయ పరచాలని ఉంది. కొడుకూ, కోడలూ బస్సు ప్రమాదంలో పోయేటప్పుడు పసిగుడ్డును అప్పజెపితే, దాన్నే చూసుకుంటూ ఇన్నాళ్ళూ పెంచింది. ఆ ఇల్లూ కాస్త పొలమూ ఉండబట్టి ఎలాగో పెంచి డిగ్రీ దాకా చెప్పించింది. ఇక ఒక అయ్య కప్పగిస్తే తన భారం తీరినట్టే.'

ఇలా ఆలోచిస్తూ గుమ్మంలో అడుగుపెట్టిన బామ్మగారు మెట్టు కెగువగా తలుపుల కింద కనపడ్డ తన నీలం రంగు చెప్పులు ( దారం కట్టినవి ) చూడగానే నిశ్చేష్టు అయి అలాగే ఉండి పోయిం దొక్క క్షణం. మళ్ళీ అంతలోనే తేరుకుని, 'అయ్యో! నా మతి మరుపు ముక్కలుగానూ! చెప్పులు ఇంట్లోనే ఉంచుకుని అక్కడింత సేపు అవస్థ పడ్డాను' అని ముసిముసిగా నవ్వుకుంటూ ఇంట్లో ప్రవేశించే సరికి ముందు గదిలో కబుర్లాడుకుంటూ కన పడ్డారు రాజ్యం, గోపాలం!

బామ్మగారిని చూడగానే గోపాలం వినయంగా లేచి నిలబడి, "నమస్కారమండీ. నా పేరు గోపాలం అంటారు. నేను సుమతి అన్నను" అన్నాడు తనని తను పరిచయం చేసుకుంటూ. అయినా బామ్మగారికి అర్థమయినట్టు లేదు. అలాగే చూస్తూ నిలబడింది.

"నే నెప్పుడూ చెపుతూ ఉంటాను—నాతోటే చదువుకుంటుంది సుమతి. మనింటికి వచ్చింది కూడా రెండుసార్లు. వాళ్ళన్నగారే ఈయన" అంది గుర్తుచేస్తూ రాజ్యం.

"'అలాగా, బాబూ. కూర్చో...కూర్చో. మీ చెల్లిని చూశాలే నేను. ఎక్కడా మీ రుండేది?" అని అడిగింది వంటింటివేపు నడుస్తూ.


"ఇక్కడికి కాస్త దూరమేనండీ. 'నెహ్రూ నగర్'లో మే ముండేది. మా చెల్లాయికి ఏదో పుస్తకం కావాలంటేనూ బజారంతా గాలించినా దొరకలేదు. మీ రాజ్యం ఎక్కడో కొన్నాదని చెప్పింది మా చెల్లాయ్. సరిగ్గా కనుక్కుని కొని పట్టుకుపోదామని ఇటు వచ్చేను. మళ్ళీ ఇంత దూరం రావాలంటే కష్టంకదా!"

"అలాగా? మంచిది, బాబూ...మీరు మాట్లాడుతూ కూర్చోండి. నేను క్షణంలో 'కాఫీ చుక్క' కాచి తెస్తాను. తాగి వెళుదువు గాని" అంటూ వంటింట్లోకి దారి తీసిం దావిడ.

"అబ్బే... ఇప్పుడు మీ కెందుకు శ్రమ? నేను వెళ్ళి వస్తాను" అన్నాడు వినయంగా.

"అయ్యో! ఈపాటి భాగ్యానికి శ్రమేముంది, నాయనా! కూచో" అంటూ కాఫీ ప్రయత్నంలో పడింది.

'అబ్బాయి ఎంత నెమ్మదస్తుడు! ఆ వినయం, ఆ తీరు...చక్కటి సంబంధం—ఏ పిల్ల పూజ చేసుకుంటోందో...పోనీ, అడిగి చూస్తే? అయినా నా పిచ్చిగాని, అనుకోగానే అయిపోయిందా! దాని



రాతెలా ఉందో!' కాఫీ చేస్తున్నంతసేపూ అతడి నెలా మాటల్లో పెట్టాలో పథకం వేస్తూనే ఉంది బామ్మగారు!

"రాజ్యం! రా, తల్లీ. ఈ గళాసుల్లో కాఫీ పోసేను...అబ్బాయి కిచ్చి నువ్వూ తీసుకో" అంది బిగ్గరగా.

"ఆఁ" అంటూ లోనకి వచ్చి రెండు గ్లాసులూ ఎత్తి పట్టుకొని, "నువ్వూ రావే, బామ్మా... మాట్లాడుదువు గాని" అంది రాజ్యం.

"అలాగే. నడు" అంటూ తన గ్లాసు కూడా తెచ్చుకొని గుమ్మానికి చేరబడి సావకాశంగా ప్రశ్నలు ప్రారంభించింది కాఫీ పూదుకుంటూ. ఆవిడ ప్రశ్న లన్నింటికీ ఓపికగా సమాధానా లిస్తున్నాడు గోపాలం.

## కొన ఊపిరి

రూపాయి బిళ్ళ
తరిగి తరిగి చవితి చంద్రుడైంది.
అంకెల్తో గారడీ చేస్తారు
గాడిద కొడుకులు!
వంచి పట్టుకొని బయల్దేరిన
ఇల్లాలి కళ్ళల్లో
కొండలు
ధరల కొండలు!!
జీతాలు పెరగ్గానే
రూపాయి తరుగుతుంది.
ఎలెక్షన్లు రాగానే
రూపాయి చస్తుంది.
రాసే కవిత్వంలో
అర్థం చస్తుంది
తిట్లు మిగుల్తాయి.

- ఎన్. గోపి

"ఇంకా ఉద్యోగం రాలేదండీ! దానికోసమే చూస్తున్నాను. ఇవాళ ప్రొద్దుటే ఒక ఇంటర్వ్యూ ఇచ్చి వచ్చాను. దేవుడి దయవల ఇదైనా దొరికితే గట్టున పడ్డట్టే" అన్నాడు రాజ్యంవైపు కొంటెగా కన్ను గీటి.

"తప్పక దొరుకుతుందిలే. దిగులుపడకు. ఇంతకీ దేనికైనా కాలం కలిసి రావాలికదా... ఎంతటి తెలివైన వాళ్ళకైనా 'ఆ రోజు' వస్తేగాని పని సానుకూలపడద దంటారు. ఇంతకీ మీ చెల్లి మా రాజ్యం ఈడుదేగదూ? సంబంధా లేమైనా చూస్తున్నారా? నీ ఎరికలో మంచి పిల్లా డెవరైనా ఉంటే చూడు, బాబూ, మన రాజ్యానికి కూడా... నీ మేలు మరిచిపోను. ఒంటరిదాన్ని. చూసేవాళ్ళూ, తిరిగేవాళ్ళూ నా కెవరున్నారు, చెప్పు?" అంది రాని నీళ్ళను బలవంతంగా తెప్పించినట్టు కళ్ళొత్తుకుంటూ.

'ఏమిటే! చెట్టంత మనిషిని నన్ను ఎదురుగుండా పెట్టుకొని ఇంకా 'మంచి' సంబంధం కావాలిట.' మనసులోనే పళ్ళు నూరుకొన్నాడు గోపాలం.

మనసులో పళ్ళుంటాయా అనుకోకండి. పరిమళాలున్న గదికి ఎదుటి గదిలోనే పళ్ళూ ఉంటాయి. పరిశోధించండి ఒక్కసారి.

"మా అమ్మా మీలాగే తొందరపెడుతుంది చెల్లాయ్ పెళ్ళికోసం. దేనికైనా టైము రావాలిగా మీరు చెప్పినట్టు? దానికోసం నన్ను 'ఎర' పెట్టి సంతలో పశువులా బేరం చేస్తోంది. ఛ...ఛ! నా కదీ అస లిష్టం లేదు. ఇప్పుడు దానికోసం నేను అమ్ముడయిపోతే చెల్లికి మంచి సంబంధమే చెయ్యవచ్చు గానీండి. నాకు నరిపడ దా పద్ధతి! ఏమంటారు? ఈ ఏడు ఎలాగో ఒకలా ఉద్యోగమంటూ సంపాదించి, నాకు ఇష్టమైన చదువుకున్న అమ్మాయిని కట్నం లేకుండా చేసుకుంటే. రేప్పొద్దుట ఒకటి, రెండేళ్ళలో ఇద్దరం కలిసి అపాటిదాని పెళ్ళి చెయ్యలేమా చెప్పండి?" అన్నాడు గంభీరంగా.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-17

బ్యాంకు సర్వీసు
రిక్రూట్ మెంట్ బోర్డు
పై రిక్రూట్‌మెంట్ బోర్డు వారు జాతీయం చేయబడిన 14 బ్యాంకులలో నున్న 2,694 క్లర్కు పోష్టులను భర్తీ చేయుటకు త్వరలో పరీక్ష నిర్వహించనున్నారు.
పై పరీక్ష కనుగుణముగా, నమూనా ప్రశ్నా పత్రముల ననుసరించి వ్రాయబడిన ఈ క్రింది పుస్తకం తప్పక చదవండి.
"BANK COMPETITION EXAMS"
for Clerical Cadre
By Dr. S. LAKSHMI NARAYANA, M.A., Ph.D.,
ఈ పుస్తకములోని విషయ సూచిక : జనరల్ నాలెడ్జి, జనరల్ ఇంగ్లీషు, Intelligence Psychological Tests, Arithmetic, Essays & Letter—Writing
ధర : రూ. 12—00
అన్ని పుస్తకముల షాపులలో దొరుకును. లేదా వ్రాయండి :
డి. బోస్ అండ్ బ్రదర్స్
3—3—858, కాచిగూడ, ఆర్యసమాజ మందిర్ ఎదుట, హైదరాబాద్—500027

దీర్ఘ వ్యాధులకు ఉత్తమవైద్యం



నరముల బలహీనత
జ్ఞాపకశక్తి యవ్వనశక్తి
హెర్నియా బుడ్డవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి
డా॥ దేవర, పోస్ట్ 551, మూత్రకోశవైద్యశాల
బ్రాంచి: 6/13 ... బ్రాడీపేట, గుంటూరు-2

"బంగారంలాంటి మాట చెప్పేవు. నీలాంటి వాళ్ళు నూటికొక్కరున్నా చాలు ! మా అమ్మ ఎన్ని నోములు నోచి కందో నిన్ను!" బాహ్యంగా అని మళ్ళీ నెమ్మది, నెమ్మదిగా గొణుగుతూ, "మా రాజ్యం అదృష్ట మెలా ఉందో...ఎటువంటివాడు వస్తాడో" అంది దీర్ఘం తీస్తూ.

"అదేం మాట ! నిజానికి మా చెల్లాయికంటే ఒక చాయ ఎక్కువ మీ రాజ్యం ! మీ కుటుంబ గౌరవం, ఆ నడతా చూసి ఎవరైనా కళ్ళ కద్దుకుని చేసుకుంటారు...మీరేం దిగులు పెట్టుకోకండి. ఆన లింతెందుకూ? నాకు ఉద్యోగం దొరికిపోనీయండి. మీ కభ్యంతరం లేకపోతేనే సుమండీ! ఏది...నే చేసుకోనూ...మరొకరికి దక్కనిస్తానా మీ మనవరాల్ని?" అనేశాడు ధైర్యంచేసి. అమ్మయ్య ! అసలు ఆ రోజు ప్రత్యేకంగా వచ్చినది బామ్మగారితో ఈ విషయం చెప్పడానికే !

'ఆ అమలాపురంవాళ్ళు ఒప్పేసుకొనేలా ఉన్నారు. నలుగురి నోట్లో మన విషయం నానక ముందే బామ్మకి మన విషయం చెప్పేయ'మని గోల పెట్టింది రాజ్యం.

'ఉద్యోగం లేకుండా ఏ ముఖం పెట్టుకుని పెళ్ళి మాట్లాడమంటావు?' అని కొట్టిపారేశాడు గోపాలం. కానీ సమయం మించిపోతుందేమోనని భయం ! తనకు ఉద్యోగం దొరికేలోగా పదిమంది పెళ్ళి కొడుకుల ఎదుట కూర్చుండుకు ఇబ్బంది పడుతూంది రాజ్యం ! (ఉట్టిదే. నిజాని కా భావం తనకే! ) సరే, ఏమయితే అదే అయింది. సమయం వచ్చిందికదా అని అనేశాడు ధైర్యంచేసి.

"ఎంత చల్లటి కబురు తెచ్చేవు, నాయనా ! నా ఆయుష్షు కూడా పోసుకో ! నీలాంటి మంచి వాడు వెయ్యి జన్మలకైనా దొరకడం ఎంత అదృష్టం ! మా రాజ్యం పెట్టి పుట్టింది. వెధవ ఉద్యోగాని కేమిటి? ఇవాళ కాకపోతే రేపొస్తుంది. ధనరాసుల కాశపడి పిల్లని పరాయి చోటిస్తే... రేప్పొద్దుట ఈ ముసలి దేహాన్ని కడకాలంలో చూసేదెవరు చెప్పూ?" అంది దీనంగా మొహం పెట్టి.

'హమ్మ, బామ్మా ! అదా నీ ప్లాను ! కాలికేస్తే మెడకీ, మెడకేస్తే కాలికీ...ఘటికురాలివే మొత్తానికి' అనుకొని, "ఎంత మాట ! మీవంటివారు పెద్ద సాయం ఉండడంకంటే మాకేం కావాలి? మరి నే నొస్తాను. అలా శివాలయంవేపు వెళ్ళి ఇంటికి వెళ్ళిపోతాను" అన్నాడు లేస్తూ.

"మంచిది, బాబూ. నీ దైవభక్తే నిన్ను కాపాడుతుంది. మంచి రోజు చూసుకొని శాస్త్రులు గారిని మీ ఇంటికి పంపిస్తాను. పెద్దలతో అన్ని విషయాలూ సంప్రదించాలిగదా?"

"అలాగే. మరి నే వెళ్ళిరానా? రాజ్యానికి చెప్పండి" అన్నాడు గుమ్మం దాటుతూ.

'పచ్చిపిల్ల—పారిపోయింది పెళ్ళిమాట ఎత్తగానే.' ముసిముసిగా నవ్వేరు బామ్మగారు.

చకచకా నడిచి గుమ్మం దాటిన గోపాలం చటుక్కున ఆగి వెనక్కి తిరిగి రెండడుగులు వేసి,గుమ్మం వారగా ఉన్న నీలి హవాయి చెప్పులు తొడుక్కుని చాలా ఠీవిగా వెనక్కి తిరిగైనా చూడకుండా సాగిపోయాడు.

మనవరాలి అదృష్టానికి పొంగిపోయి తన్మయంగా ఒక్క క్షణం కళ్ళు మూసుకుని తెరిచేసరికే గేటు దాటి వెళ్ళుతున్న గోపాలం... కాళ్ళకి నీలి చెప్పులు! చేళ్ళున వీపు మీద చరిచినట్లు అయి లేచి నిటారుగా నిలబడింది. గబగబా గుమ్మందాకా వచ్చి అటూ, ఇటూ చూసింది. లేవు! వేసుకెళ్ళిపోయాడు. పొరపాటున వేసుకున్నాడేమో, అతనివి ఉన్నాయేమోనని గుమ్మానికి అటూ, ఇటూ వెతికింది. లేవు. ఆవిడ మెదడులో శూన్య మావరించింది.

'తన చెప్పులు తొడుక్కెళ్ళి పోయా డేమిటి?' "రెడ్డొచ్చె మొదలాడు" అన్నట్లుంది' అనుకుంటూ ఉండగానే —"బామ్మా ..." అంటూ గదిలోంచి ఇవతలి కొచ్చింది రాజ్యం. ఆమె ముఖంలో ఆనందం చిందులు వేస్తూంది.

## ఏ సెం మ్

ప్రాణ సన సాగరంలో
అస్థిరత వాయుగుండం
సుళ్ళు తిరుగుతున్న వేళ
ఎక్కడా
అలికిడి లేదు.
అంతటా
శ్మశాన నిశ్శబ్దం!
మహా అయితే
ఏ నక్కో, ఏడుస్తూంటుంది
అ ప్పుడప్పుడూ !
రెండు రోజుల తర్వాత
ఉరిశిక్ష కోసం
సిద్ధంగా ఉన్నట్టుంది వర్తమానం
ఈ గీతం
నే వేసిన వారధి !
దిగులు కొండని
కిందికి దింపిన సారధి!

- స్వామి

"రాజ్యం ... నా చెప్పులు" అంది అయోమయంగా బామ్మగారు.

"అయ్యో! గుడిలో వదిలి వచ్చేశావా? నే వెళ్ళే ముందు చెపుతూనే ఉన్నాను మరిచిపోకుండా వేసుకు రమ్మని. ఈ పాటికి ఎవడో కొట్టేసే ఉంటాడు" అంది బాధగా.

బామ్మగారు చటుక్కున "కాదే, అసలు నే తొడుక్కు వెళ్ళడం నువ్వు చూసేవు కదూ" అంది అనుమానంగా.

"ఆఁ. తొడుక్కునే వెళ్ళేవు కదు టే!నేచూశాగా. లేకపోతే ఇంట్లో ఏవీ?" గది నలుమూలలా పరికిస్తూ అంది రాజ్యం.


"అదేనే..." అంటూ ఒక్క క్షణం ఆలోచిస్తూ ఉండిపోయిన బామ్మ గారికిమెరుపులా ఒక ఆలోచన వచ్చి గజగజా వణికిపోయింది. ఉన్నతలో శిర రాజ

పుడిగుండం తిరిగినట్లయింది.

'అయితే నా చెప్పుల దొంగ ఈ గోపాలమే? అమ్మో! ఎంతదగా!' క్షణంలో కర్తవ్యం ఆలోచించి 'దొంగని దొంగగానే పట్టాలి' అనుకొని, "రాజ్యం! తలుపేసుకో. నే నిప్పుడే వచ్చేస్తా. సినిమా కెళ్ళకు" అని ఆమె సమాధానం కోసమైనా చూడకుండా గబగబా రోడ్డు మీదకి నడిచి వేగం పెంచింది. ఎంత వేగం నడిచినా ఒళ్ళు పూగుతూందే గాని, అడుగులు పడటం లేదు. మలుపు తిరిగే సరికి రిక్షా కనబడింది. 'వాడు పారిపోకుండా పట్టుకోవాలి. శివాలయంవేపు వెళతానన్నాడు. ఈపాటికి అక్కడే ఉంటాడు. త్వరగా వెళ్ళి తొడుక్కుని కనబడితే నిలవేసి దులిపెయ్యాలి. నే నిలా నడిచి వెళ్ళితే వాడు పారిపోతాడు. అర్ధ రూపాయి పోతే పోయింది. రిక్షా ఎక్కేస్తాను. పది రూపాయల చెప్పులు' అనుకుంటూ రిక్షా అబ్బిని కేకేసి, అందులో రెండు నిమిషాల్లో గుడి

'అయినా దానికి బుద్ధిలేదూ! ఇలాంటి పోకిరీగాళ్ళని ఇంట్లోకి రానిచ్చి ఆ కబుర్లేమిటీ దానికి? వెళ్ళేసరికి ఒకళ్ళ పక్క నొకళ్ళు కూర్చుని ఆ ఇకఇకలూ, పకపకలూ! హవ్వ! ఇరుగు పొరుగు చూస్తే ఏమనుకుందురు? ఇంటికెళ్ళి గట్టిగా బుద్ధిచెప్పాలి దానికి. ఎంతకీ రాడేం ఖర్మ! కాళ్ళు పీకేస్తున్నాయి. పోనీ, లోపలి కెళ్ళి చూస్తేనో? అమ్మో! వద్దు. ఏ చాటునుండో నన్నే చూస్తూ ఉండి ఉంటాడు. నే నిటు జోళ్ళు విప్పి లోన కెళితే మళ్ళీ చెప్పులు కాజేసి పలాయనం చిత్తగిస్తే ఏది దారి? విప్పను గాక విప్పను!' దృఢనిశ్చయంతో అలాగే నిలబడింది ఎంతోసేపు. అటుగా వచ్చిన కర్పూరం పిల్ల "బామ్మగోరూ! చెప్పులు దొరికి పోనాయేటండి? ఇసిత్రం! నే నెంత ఎతికినా కాపల్లేదు" అంది నవ్వుతూ.

దానివేపు చూసి, చేత్తో సంజ్ఞచేసి పిలిచి,




ముందుకు చేరుకుంది. రిక్షావాడికి డబ్బులిచ్చి పంపించేసి గుడిముందు కుప్పగా పోసి ఉన్న జోళ్ళ వేపు వడివడిగా నడిచింది. ఒక పక్కగా వేరే పెట్టి ఉన్నాయి నీలం రంగు హవాయి చెప్పులు. ఆత్రతగా వాటిని తీసి దగ్గరగా చూసింది.

'సందేహం లేదు. దారంకూడా ఉంది, నావే' అనుకొని కాళ్ళు ముందు వేసుకొని గబగబా రెండు చెప్పులూ ఎక్కించేసుకుని విటారుగా నిలబడింది.

'ఇంక రానీ, వాడి పని పడతాను. అడ్డగాడిదని గడ్డిపెట్టి పంపిస్తాను. దొంగ వెధవకి పెళ్ళి ఒక్కటే తక్కువ! అన్నీ బూటకం కబుర్లే కాబోలు. నయం, పిల్లని మాయచేసి, అన్యాయం చేసి పోయాడుగాదు. వేళకి ఇంటికి చేరుకున్నాను గానీ లేకపోతే ఏం చేసునో రాజ్యాన్ని! ఆ దనలే వెర్రిది ...' గడిచిన గండం కొని గుండెమీద చెయ్యేసుకుంది.

తలుపా

"ఒసే, పిల్లా! లోపలికెళ్ళి తెల్లచొక్కా వేసుకొన్న అబ్బాయి ఉన్నాడేమో చూడు. ఉంగరాల జుట్టు అదీను. పాతికేళ్ళుంటాయి. కళ్ళకి అద్దాలు పెట్టుకుంటాడు" అంది గోపాలాన్ని ఆ పిల్ల కర్థమయ్యేలా వర్ణిస్తూ.

"నా నెల్లనండి. బేరాలు పోతాయి" అంది గునుస్తూ.

"నే నంతదాకా చూస్తాలేవే. మంచిదానివి. చూసి రావూ? నీకు పది పైసలిస్తాను" అంటూ కొంగు ముడి విప్పి పది పైసలు ముందే దాని చేతిలో పెట్టింది.

"అయితే ఈ పళ్ళెం చూస్తూ ఉండండి. నే వెళ్ళి పోస్తాను" అంటూ బామ్మగారి పక్కగా ఉన్న సిమెంటు దిమ్మమీద పళ్ళెంపెట్టి తుర్రు మంది.

"హోయ్, ముసలమ్మా! కర్పూరం, పూదొత్తు లియ్యి." ఎవరో మోటుగా పళ్ళెంలోకి అర్ధ రూపాయి కాసు విసిరి నిలబడ్డాడు దిమ్మకెదురుగా.

వాడిని కొరకొరా చూస్తూ ఏదో అనబోయి, మళ్ళీ ఆ పిల్లకిచ్చిన మాట గుర్తుకొచ్చి మవునంగా రెండు పేకట్లూ అందించి చిల్లర లెక్కపెట్టి ఇచ్చింది.

'ఇదేమి ఖర్మరా, దేవుడా! ఎవరైనా తెలిసిన మొహాలిటు తగలడితే నా పరువేంగాను!' అని వగచే సమయంలో—"అటువంటి బాబు లెవ్వరూ అందంట నేరండీ. బాగ సూసినాను" అంది పళ్ళెం అందుకొంటూ కర్పూరం పిల్ల.

"అరె... పేకేటు తగ్గినాదే. ఒపురైన కొన్నా రేటమ్మా?" అంది మళ్ళీ ఆ పిల్ల.

"అవునే. ఒక అబ్బి వచ్చి అర్ధ రూపాయ ఇచ్చి రెండు పేకట్లూ పట్టుకెళ్ళేడు. ముప్పై పైసలు లెక్కపెట్టే ఇచ్చానులే."

"అదేటండమ్మా? అయి ముప్పై పైస లైతే ఇరవై కే ఇచ్చేసినారా? పది పైసలు నష్టమే! మా అయ్య తక్కువ కమ్మిన్నవి నన్ను సీరేస్తడు" అంది బేలగా బామ్మగారిని చూస్తూ.

"అలాగటే... నాకు తెలియక ఇచ్చేశాను. పోనీ, నీకు ఇచ్చేద్దామంటే నా దగ్గిర చిల్లిగవ్వ లేదు. పోనీ, ఆ పదిపైసలు రేపొచ్చినప్పుడు నీ కిచ్చేస్తాలే" అంది అంతకంటే బేలగా బామ్మ గారు.

"పోన్లెండమ్మగారూ. మీా రిచ్చిన పదిపైస లిందు లేస్తే సరిపోతది లెండి. అయినా బాపనమ్మ కేటి తెలుస్తది యాపారం" అని సణుక్కుంటూ ముందుకు సాగిపోయింది 'కష్టమర్సుని' పట్టు కుందుకు.

'దీనికీ చులకనైపోయాను ఆఖరికి. ఎంతకీ రాడేం? లోపల కూడా లేడుట. బహుశా నేనొచ్చే లోపలే నావి విడిచి మరెవరివో తొడుక్కుని చక్కాపోయి ఉంటాడు—నే నెంత నిలబడ్డా ఇంకేంతే. పోనీ, నావి నాకు దొరికేయి. మళ్ళీ కనబడి నప్పుడు వాడి సంగతి చెపుతాను' అని నిట్టూర్చి ఇంటిదారి పట్టింది. వస్తున్నప్పుడున్న ఉత్సాహం, ఉద్రేకం లే విప్పుడామెలో.

చెప్పులు దొరికాయన్న సంతోషం కన్నా అంతకు ముందు అతడిని తప్పు అంచనా వేసినందుకు బాధగా ఉంది. 'ఎంతకి తెగించాడు! పెద్దింటి పిల్లడు. చదువుకున్నవాడు. రేపో మాపో వెయ్యి రూపాయ లార్జించుకోవలసిన వాడు. ఇంత నీచపు బుద్ధులా? ఛీ...ఛీ. వీళ్ళ తాతగారు మహాపండితులు. అంత గొప్ప వంశంలో పుట్టిన వీడి కిదేం బుద్ధి? ఇలాంటి వాడికి తెలిసి తెలిసి పిల్లనెలా ఇవ్వడం? ఇంకా ఏమేం బుద్ధులున్నాయో? రంకు నేర్చినమ్మ బొంకు నేర్వం దని. ఇలాంటి వాళ్ళని నమ్మకూడదు. వాడి అంద చందాలు చూసి రాజ్యం పూరికే మిడిసి పడిపోతూంది. దానికి గట్టిగా బుద్ధి చెప్పాలి ముందు' అనుకుంటూ ఇంటి గుమ్మం ఎక్కేసరికి సంబరంగా ఎదురొచ్చింది రాజ్యం!

"దొరికాయా చెప్పులు? నే చెప్ప లేదూ అక్కడే మరిచిపోయుంటావనీ" అంది.

అనుకోని ఆవాలిదృశ్యకుండా లోపలికి నడిచి గోడ కానుగా చెప్పు... విడిచి, "హమ్మయ్య!" అంటూ వంటింటి గుమ్మం ముందు చతికిల బడింది.

రాజ్యం వంటింట్లోకి వెళ్ళి గ్లాసుతో నీళ్ళు పట్టుకొచ్చి బామ్మ కందిస్తూ, "బామ్మా! ఏకో వంటి 'ఐడియా' వచ్చిందే నువ్వటు వెళ్ళగానే, నాకు రాదాం. ... ... ... అంటే గోపాలంగారికికూడా సాయం చేసినట్టు ఉంటా" అంది కొంచెం సిగ్గు పడుతూ. అప్పుడే రాజ్యం స్వాహాలు తారామండలంలో ఉన్నాయి. గోపాలం బామ్మని చాలా సంతోషంగా ఒప్పేశాడని ఆమెకి ఎంతో సుఖంగా ఉంది. బామ్మద్వారా మాట్లాడించి మనవరాలికోసం పెళ్ళి కుదిర్చేస్తే గోపాలం. తనూ దీనికీ ఏంతా లేకుండా, అలా ఆలోచిస్తూ ఉంటే... బామ్మగారు గ్లాసుడు నీళ్ళు గటగటా తాగేసి, గ్లాసు కింద పెట్టి, రాజ్యం చెయ్యి పట్టుకుని లాగి తన దగ్గర కూర్చో పెట్టుకుంది.

"ఇదిగో, రాజ్యం. నువ్వింక ఆ గోపాలంగాడి





పంటినొప్పివల్ల కలిగేది కేవలం బాధ మాత్రమే కాదు.
దంతక్షయానికి అది సంకేతం కూడా. అశ్రద్ధ చేస్తే
దంతక్షయం మరింతగా జరిగి పిప్పి పళ్ళు అయిపోతాయి




పిప్పి పళ్లను నిరోధించే టూత్ పేస్ట్

పరిస్థితి విషమించక ముందే మీ కుటుంబంలో వారంతా వాడండి సిగ్నల్ 2 —దంతక్షయాన్ని నిరోధించడంలో నిరూపించబడిన టూత్‌పేస్ట్. దీనిలోని ప్రత్యేకమైన ఫ్లోరైడ్ ఫార్ములా పళ్లతో కలిసి వాటిని గట్టిపరుస్తుంది, పళ్లకు హాని కలిగించే నోటి ఆమ్లాలను నిరోధించేందుకు మరింత శక్తి నిస్తుంది—పిప్పి పళ్ళు కాకుండా కాపాడుతుంది. దంతక్షయాన్ని అరికట్టడంలో దీనికి మించిన టూత్ పేస్ట్ లేదు. మేం చెప్పిందే మీరు నమ్మక్కర్లేదు. ఏ దంత వైద్యుని కూడా అడగండి.



సిగ్నల్ 2 ఫ్లోరైడ్‌తో కుటుంబంలో వారికి పిప్పి పళ్లు రాకుండా నిరోధిస్తుంది.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్—SIG. 1-303 TL

పేరెత్తకు. మా అప్ప మనసడికి ఈ దగుల్బాజీ గాడి చెల్లి తప్ప మరెవరూ పిల్ల దొరక్క పోదు. నీకు ఇంతకి వది రెట్లు మంచి సంబంధం ఖాయం చేస్తున్నాను. నువ్వింక ఎదురు చెప్పకు. అర్థ మయిందా? మళ్ళీ వాడి నీ గడపలోకి రానిచ్చినా, వాడితో మాట్లాడినా నే నూరుకోను. అమ్మా, అబ్బా లేనిదాన్ని ఇంత చేసేను. నా మాట మీద నీకు గౌరవ ముంటే నిలుపుకో!'' అంది గోడ కానుకుని కళ్ళు అరమోడ్పుగా చేసి, నింపాదిగా.

రాజ్యం తెల్లబోయింది. నోట మాట రాలేదు. కళ్ళ నీళ్ళ పర్యంతమైంది. 'ఇదేమిటి? ఇప్పటి కిప్పుడు గోపాలాన్ని అంతగా పొగిడిన బామ్మకి ఇంతలో ఏమైంది? బామ్మని మంచి మాటలతో పెళ్ళికి ఒప్పించాడని ఎంతో సంబరపడి పోతూంది తను. చేసిన ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీ రయింది. ఇంకేమిటి చెయ్యడం? మనసైన వాడిక దూరమై ఎవరినో పెళ్ళాడి బామ్మ మాట వినడమా? బామ్మ నెదిరించి గోపాలం వెంట నడవడమా? అది తనకు సాధ్యం కాదు. బామ్మని నెదిరించలేదు తను.' గుడ్ల నీరు కుక్కుకుంటూ గదిలో దూరి తలు పేసుకుంది రాజ్యం.

* * *

ఆ రోజు శుక్రవారం. ప్రతి శుక్రవారం దుర్గ గుడికి వెళ్ళే అలవాటు రెండు, మూడేళ్ళుగా చేసుకుంది రాజ్యం. దుర్గ మీద భక్తి కన్నా గుడి కోనేరు వద్ద ఎదురుచూసే గోపాలాన్ని కలుసుకోవడం కోసమే ఈ అలవాటు చేసుకుందంటే సబబుగా ఉంటుంది. కానీ, బామ్మ గారి నిశ్చయం విన్న దగ్గర నుంచి రాజ్యం చాలా బెంబేలు పడిపోయింది. గోపాలం ఎదుట పడితే అతనికి ఏం చెప్పాలో తెలియక కిందటి వారంకూడా దుర్గ గుడికి వెళ్ళకుండా తప్పించుకుంది. కాని, అతణ్ణి చూడకుండా ఉండటం చాలా కష్టమయింది ఆమెకు.

ఈ వారం మాత్రం ఏదైనా వెళ్ళి అతడి నొక సారి చూసి, విషయం వివరించి మార్గ మేదైనా ఉంటే ఆలోచించాలనీ, లేకపోతే శాశ్వతంగా అతడి నుంచి వీడ్కోలు తీసుకొని మరిచిపొమ్మని చెప్పాలనీ బయలుదేరింది రాజ్యం.

ఆలయానికి బయలుదేరిన రాజ్యాన్ని అనుమానంగా చూసి, "త్వరగా వచ్చెయ్యి, పొద్దుపోకుండా'' అని హెచ్చరించింది బామ్మగారు.

గుడిలో దర్శనా నంతరం అలవాటుగా కోనేరు సమీపించిన రాజ్యానికి అక్కడ చెట్టు కింద తన కోసమే ఎదురు చూస్తున్న గోపాలం కనిపించేసరికి గుండెలోంచి దుఃఖం తన్నుకొచ్చింది. నిగ్రహించుకొని, అడుగులో అడుగు వేసుకుంటూ అతణ్ణి సమీపించింది.

"కిందటి వారం రాలేదేం, రాజ్యం? నీకోసం ఎంతసేపు చూసేనో తెలుసా? నీ కో శుభవార్త చెబుదామని చూసి, చూసి వెళ్ళిపోయాను. నయం, ఇవాళైనా వచ్చేవు. ఏమిటో చెప్పుకో చూద్దాం!'' అన్నాడు ఉత్సాహం ఉరకలు వేస్తున్న గోపాలం.

రాజ్యం ఏమీ మాట్లాడకపోవడం చూసి— "అరే! అలాగున్నా వేమిటి? ఆ కొలనులో తామరలా ఉండే నువ్వు అమ్మవారి మీంచి తీసేసిన నిన్నటి పువ్వులా'' అన్నాడు చమత్కారంగా.


"వాల్లే, అవు. నా కేమీ బాగాలేదు.''

"ఏమిటి బాగాలేనిది? నాకు ఉద్యోగం దొరక డమా? లేక నే నివాళ ఎద్వాన్సు కూడా తీసుకొని నిన్ను రెక్కల గుర్రం ఎక్కించి అలా, అలా గాల్లోకి ఎగరేసుకు పోవాలనుకోవడమా?''

"గో పూ!'' అంటూ చెట్టుకింద కూలబడి, మోకాళ్ళలో మొహం దాచుకొని వెక్కి వెక్కి ఏడ్వడం మొదలు పెట్టింది రాజ్యం.

"అరెరె! నే నింతసేపూ నువ్వు సీరియస్‌గానే అంటున్నా వనుకోలేదు, రాజ్యం ... సో సారీ ... ఏమయింది? ఏమిటీ ఏడుపు? చెప్పవూ?''

ఆమెను ఓదార్చి, లాలించి, బుజ్జగించి, నవ్వించి అసలు విషయం రాబట్టేసరికి బ్రహ్మ ప్రళయ మయింది గోపాలానికి. బామ్మగారి నిరసనకు కారణ




మేమిటో తెలియని గోపాలం — "అస లింతకీ బామ్మగారికి నా మీద కోపం రావడానికి కారణ మేమిటే, రాజ్యం!'' అన్నాడు సాలోచనగా.

"అదే అర్థం కావటం లేదు'' అంది నీరసంగా రాజ్యం.

"ఏమైనా తిట్టేరా? అహ, 'ఇన్‌ఫర్మేషన్' కోసం అడుగుతున్నాను. ఆవిడ కోప మెందుకో తెలుసుకుంటే దిద్దుకుందుకు ప్రయత్నించవచ్చు కదా?''

"నాకేమీ చెప్పడం లేదు, గోపాల్. నేను అడిగినా, 'నీ కెందుకు? నే చెప్పినట్టు విను. వాడిని మరిచిపో' అంటుంది గానీ, కారణం చెప్పదు. ఏం చెయ్యడం చెప్పు? ఇంక వేరే మార్గం లేక నీకు చెప్పి సెలవు తీసుకుందామని వచ్చేను. నన్నింక మరిచిపో'' అంది కన్నీళ్ళతో.

"అదేం కుదరదు. సినిమా కాదిది నువ్వు మరిచిపో అంటే నేను ఇంటికి వెళ్ళి విషాద గీతం పాడుకుంటూ విషం తాగెయ్యడానికి. ఆవిడ ఒప్పుకొన్నా, ఒప్పుకోక పోయినా నిన్ను ఎత్తుకుపోయి గోపాలుడు రుక్మిణిని పెళ్ళాడినట్లు చేసుకుంటాను — అండర్‌స్టాండ్? ఇప్పుడు నేను నిరుద్యోగిని కాదమ్మాయ్ చేతులు ముడుచుకుని కూర్చుందుకు'' అన్నాడు కాల రెత్తుకుంటూ.

"సరేలే బడాయ్'' అంది రాజ్యం కూడా నవ్వేస్తూ.

"అదీ... అలా రా దారికి. ఇప్పుడు చెప్పు ఏం చేద్దాం? నే నడిగిన ప్రశ్నలకి సూటిగా జవాబులు చెప్పు. అబద్ధాలు లేకుండా జరిగినది జరిగినట్టు చెపితే శిక్ష తగ్గించబడును. నంబర్ వన్. నే వెళ్ళగానే ఏం జరిగింది?'' అడిగాడు డిటెక్టివ్‌లా.

బోనులో ముద్దాయిలా చేతులు కట్టుకుని చాలా సిన్సియర్‌గా చెప్పింది రాజ్యం:


"నువ్వసలు అటు వెళ్ళావా... లేచింది. గుమ్మం దాకా నవ్వుతూనే వెళ్ళింది. అంతలోనే 'రాజ్యం, నా జోళ్ళే' అంది. 'గుళ్ళో మరిచిపోయి ఉంటావులే, బామ్మా' అన్నాను.''

"ఆఁ. ఆ తరవాత?'' లాయర్‌లా ప్రశ్నించాడు గోపాలం.

"ఆహా—లేదే. నువ్వు ఇంట్లో ఉండు, ఇప్పుడే వస్తానని గుడికి వెళ్ళింది. వెళ్ళి గంటలో వచ్చేసింది చెప్పు లేసుకుని. 'దొరికి పోయాయా, బామ్మా?' అని నే నడిగితే జవాబైనా చెప్పలేదు. వెళ్ళినప్పుడు ఎంత కోపంగా వెళ్ళిందో వచ్చినప్పుడు అంతకు రెట్టింపు విసుగూ, కోపంతో ఉంది. మంచి నీళ్ళిచ్చి 'మన సునీతికి రావుం అన్నయ్యను మాట్లాడు, బామ్మా' అన్నాను. అంతే.

'ఆ దగుల్బాజీగాడి చెల్లెలే దొరికిందా మా అప్ప మనవడి' కని ఎగిరి పడిపోయిం ది.''

"ఏమందీ?'' అన్నాడు స్వరం హెంచి పిటిపిట్టు



జలకాలాట

ఫోటో :— కె. ఎస్. ఎం. రాము

బిగిసగా.

"అబ్బే, ఆడుతూ చెతన పుల్లు పోయాయని కోసం. మళ్ళీ ఎండలో వెళ్ళి వచ్చింది కదా—అందుకని కానీ. . . నీ వంటే మా బావుకి చాలా ఇష్టం" అంది గోపాలాన్ని చల్లపరచాలని.

"సుదిసువ్వేగా జరిగింది జరిగినట్టు చెప్పనున్నావు అంది బుంగ మూతి పెట్టి.

"సరే, సరే. కంటిన్యూ ఇట్. అత్త మీద కోపం దుత్త మీద అన్నట్టు బొక్క చెప్పుల కోపం నన్ను... నన్ను దగుల్బాజీ అంటుందా?" అన్నాడు. ఇంకా పళ్ళ బిగువు తగ్గలేదు.

"బొక్క నంటుతే అంత బాదే లేకపోను. కొత్తవి. అతకు ముందు రోజే నేనే బజారుకి వెళ్ళి కొని క్కొన్నాను. పాపం, చాలా సంబరపడి వేసుకెళ్ళింది. కాలు జారిపోకుండా దారంకూడా కట్టుకుంది, పాపం!" అంది అతడిని నవ్వించే ప్రయత్నంలో.

"ఆఁ!" అన్నాడు గోపాల. ఒక్కసారి. "ఏ రంగువి?" అన్నాడు వెంటనే. అతని మొహం పాలిపోయింది.

"నీలంవి. హవాయ్ చెప్పులు" అంది.

"అమ్మ దెయ్యా!" ఒక చిన్న కేక పెట్టాడు నిలబడ్డ చోటే ఒక కుప్పిగంతు వేసి.

అతడి తలలో సుడిగుండం గిర్రున తిరిగిన ట్టయింది.

ఆ రోజు... ఆ రోజు గుర్తుకొచ్చిం దతనికి.

* * *

ఆ రోజు—ఇంటర్వ్యూ రోజు—చెంబు ఇస్త్రీ చేసిన బట్టు లేసుకుని, తలకి నూనె రాసి దువ్వి, ఉన్న ంలో 'నీట్'గా తయారై బయలుదేరుతూ ఉంటే గుమ్మంలో నిలబడి సాగనంపుతూ అమ్మ అంది:

"నాయనా, గోపాలం! ఈ ఇంటర్వ్యూలో నీకు జయం కలగాలని 'మొక్కు' కట్టాను. తప్పక

గెలుస్తావుకూడా. ధైర్యంగా వెళ్ళు. అన్నటు వెళ్ళే ముందు శివాలయంలోకివెళ్ళి ఒక కొబ్బరికాయ కొట్టి దండం పెట్టుకుని వెళ్ళు."

తల్లి మాట కాదనలేక తోవే కద పోనీ అని శివాలయం వేపు నడక సాగించి, మలుపు తిరిగాడో లేదో కాలి కున్న అతుకుల చెప్పు అరున్నొకటోసారి తెగింది. అసలా చెప్పుకి అడుగు సగ భాగం అరిగిపోయే ఉంది. కానీ, పై భాగం ఉంది కదా అని మరమ్మతు చేయించుకుని వాడివన్ని సార్లు వాడాడు. 'ఈ సారి తెగితే ఇంక లేకండి భ బూ' అని ప్రార్థించాడు చమారీ వాడు. కోపంతో ఒక్క తాపు తన్ని రెండు చెప్పుల్నీ ఎత్తి దూరంగా ప్రవహిస్తున్న 'సప్త వర్ణ వాహిని' లోకి విసిరి కొట్టి ఆనందంగా అడుగులు వేశాడు.

గుడిలో దేవుని ముందు మోకరిల్లి, 'పరమాత్మా! త్వరలోనే చెప్పులు కొనుక్కునే ఆర్థిక స్వాతంత్ర్యం ప్రసాదించు. నా రాజ్యాన్ని నాకు కాకుండాచేసే ఈ పేదరికానికి వీడ్కోలు పలకేలా చెయ్యి' అని మనసారా వేడుకున్నాడు. ఇంతలో ఏదో గుర్తు వచ్చిన వాడిలా ఇంకొక విన్నపంకూడా చేసుకున్నాడు.

'అమ్మ నీకు కొబ్బరికాయ కొట్టమంది గానీ, నా దగ్గిర ఇప్పుడు అన్ని డబ్బులు లేవు. నాకు ఉద్యోగం రాగానే, రాజ్యాన్ని నా దాన్నిగా చేసుకుని నీ గుడి కొచ్చి అభిషేకం చేయిస్తాను. ఆశ పెడు తున్నానని అనుకోకు. నీకు లంచం చూపబోవటం లేదు నేను. అమ్మ మాట తీర్చలేని నా అశక్తత.' చేతులు జోడించి కళ్ళు మూసుకున్నాడు. ఇంతలో వెన్ను మీద గట్టిగా చరిచినట్టయి వెనక్కి తిరిగి చూస్తే భాస్కరం కనపడ్డాడు.

గబుక్కున చేతులు దింపి జేబులో పెట్టుకుని వాస్తవంలోకి వస్తూ, రాని నవ్వు మొహం మీద పులుముకుని, "హలో, భాస్కర్! ఏమిటి సంగతులు? గుడికొచ్చావా?" అని అడిగాడు.

చచ్చు ప్రశ్న. గుడిలో ఉన్నవాడు గుడికి హాస్పిటల్లో ఉన్నవాడు హాస్పిటలుకీ కాక క్కడి కొచ్చినట్టు?

"అవునోయ్... ఇక్కడ యాగం జరుగుతూంది కదా? అర్జనై జరుపు మన వాళ్ళే. ఇలా ఒక సారి కలిసిపోదామని వచ్చాను. అన్నట్టు, నీ కివా లేదో ఇంటర్వ్యూ ఉందన్నావు?"

"ఆఁ—దానికే వెళ్ళుతూ ఇలా వచ్చాను. అమ్మ ఒకసారి వెళ్ళి దండం పెట్టి వెళ్ళమని గోల!' అన్నాడు నవ్వుతూ, దండం పెట్టడానికికూడా స్వంత బాధ్యత వహించలేని వాడిలా.

"మంచిదే. పద, అలా కాఫీ తాగి వెళ్ళుదువు కాని" అన్నాడు బయటికి దారి తీస్తూ భాస్కర్.

"అబ్బే! ఇప్పుడే హెవీగా టిఫిన్ తిని బయలు దేరాను. పదూ, అలా మాట్లాడుకుంటూ వెళదాం." అడుగడుక్కీ అబద్ధాలే.

ఆవరణ దాటి పైకి అడుగు పెట్టగానే భాస్కర్ గబ గబా చెప్పుల వేపు నడుస్తూ 'నీవీ ఇక్కడే విప్పావా?" అన్నాడు యథాలాపంగా.

గోపాలం గుండె గుభేలుమంది. కిక్కురుమన కుండా వూరుకున్నాడు.


"ఏ రంగువి?" అన్నాడు భాస్కర్ అతడికి సహాయం చేసే ధోరణిలో వంగి తనవి వేసుకుంటూ. ఇక తప్పలేదు.

"నీ. . . నీలంవి" అనేశాడు నోటి కొచ్చినట్టు.

ఎదురుగా ఉన్న నీలం చెప్పులు గోపాలం వైపు విసురుతూ, "ఇవేనా?" అన్నాడు భాస్కర్. జవాబియ్య కుండా గబగబా ఎక్కించేసుకుని త్వరత్వరగా భాస్కర్ వెంట నడిచాడు. ఎవరైనా వెంటపడి 'ఏయ్, నా చెప్పు లేసుకెళ్ళి పోతున్నా వేమోయ్? సిగ్గు లేదూ దొంగతనం చెయ్యడానికి ?' అంటారేమో నని గోపాలం గుండె పీచు పీచు మంది. వెనక్కి తిరిగి తన నెవరూ వెంబడించడం లేదు కదా అని చూశాడు. ఎవరూ లేరు. . . నయం అనుకున్నాడు. మళ్ళీ వెంటనే 'ఛీ! ఏమిటీ పని?' అని నిలదీసింది అంతరంగం. ఏం చెయ్యాలి? భాస్కర్‌ని తప్పించు కుని వెళ్ళి విప్పేసి వస్తే? వెనక్కి లాగింది మనసు. 'వద్దు. వద్దు. ఎలాగూ తొడుక్కుని వచ్చేశావు కదా. నడు. ఇంటర్వ్యూకి చెప్పులు లేకుండా వెళ్ళితే నవ్వరూ? ఈ నాగరిక ప్రపంచంలో పాంటూ, షర్టూ వేసుకుని, ఫైలు నిండా సర్టిఫికెట్లు పెట్టుకుని, చెప్పులు లేకుండా రోడ్డు మీద నడవడం ఎంత నామర్దా! ఇదీ మన మంచికే. భాస్కర్ మంచి ఉపాయమే చెప్పాడు. అని వూరడించింది మనసు. అన్యమనస్కంగానే అడుగులు వేస్తున్నాడు గోపాలం.

'ఈ జోడు స్వంతదారు నన్నెంత తిట్టుకుంటూ ఉంటాడో! అతడి శాపం తగిలి నా ఇంటర్వ్యూ ఫెయిలయిపోతే?' మళ్ళీ కీడెంచింది పని లేని గొంతు. అయినా గుడి ముందు దొంగతనం చెయ్యడ మెంత తప్పు? పాప భీతయినా లేదు. గొంతు చించుకుంది.

'నువ్వు నోర్మూయ్! వెధవ గోల. తిండికి లేని వాడి కడుపేం కొట్టలేదు కదా? చెప్పు లేసుకుని గుడి కొచ్చాడంటే ఆ ఆసామీ మళ్ళీ కొనుక్కునే




స్థితలోనే ఉంటాడు. ఇంటర్వ్యూకి చెప్పు లేకుండా ఎలా వెళతా ననుకున్నావ్? అంతగా అయితే ఉద్యోగం దొరకగానే పది జతల చెప్పులు బీదవాళ్ళకి దానం చేసి ఈ పాపం కడుక్కుంటాడు.' గోపాలాన్ని వెనకేసు కొచ్చింది ఇంకొక గొంతు. అలా నిశ్చయించుకున్నాక చకచకా నడిచి ధైర్యంగానే ఇంటర్వ్యూ చేశాడు. అంతా అయ్యాక రాజ్యానికి ఈ సంగతి చెప్పి పోదామని వాళ్ళింటికి వెళ్ళాడు. వెళ్ళుతూ ఉండగానే తోవలో శివాలయం కనపడగానే చెప్పులు గుర్తు వచ్చి కాళ్ళు గిలగిల లాడాయి. విప్పేద్దాం అనుకున్నాడు. సరే, ఇంత సే పెలాగూ ఉంచుకున్నానుకదా—రాజ్యం ఇంటి నుండి వస్తూ విప్పవచ్చు లెమ్మని నిశ్చయించు కున్నాడు. బామ్మగారు రాజ్యాన్ని తన కివ్వడానికి సుముఖంగా ఉండటంతో ఏనుగెక్కినంత సంబర పడ్డాడు గోపాలం, గాలిలో తేలుతున్నట్టు గుడికి చేరుకుని అంతదాకా బొటన వేలు దగ్గిర పలుప్పు తున్న దారా న్నొక్కసారి కోపంగా చూసి వాటి నక్కడ విడిచి వచ్చేశాడు. కానీ ఆ చెప్పుల స్వంత దారే బామ్మగారు. వాటిని తొడుక్కొని తను వెళ్ళి మాటల కెళ్ళడం ఎంత అపార్థానికి దారి తీసింది! ఛీ! తన నెంత నీచంగా ఊహించి ఉంటుంతో బామ్మ గారు! మనసెంత గాయపడితే తనకు రాజ్యా నివ్వ కూడదని నిశ్చయించుకునుంటుందో ఆవిడ! ఇప్పుడీ చిక్కు నెలా విప్పాలి? జరిగినవి జరిగినట్టు చెపితే నమ్ముతుందా? నమ్మదు. అతనికి ఏడుపొచ్చినంత పనైంది. నిలదొక్కుకుని ఆలోచించాడు.

"ఏమి టలా అయిపోయావు?" అంటూ కుదిపింది రాజ్యం.

"ఆఁ! ఆఁ! ఆలోచిస్తున్నాను" అంటూ మరి కాస్సేపు ఆలోచించి చిటికె వేస్తూ, "రాజ్యం, రేపు పొద్దుట నేను మీ ఇంటికి వస్తాను. చూడు, బామ్మగారి నెలా మస్కా వేస్తానో" అన్నాడు.

"వద్దు, వద్దు. ఇప్పట్లో రాకు. నీ మీాద బాగా కోపంగా ఉంది. నేనే మెమ్మదిగా కనుక్కుంటానుగా? ఎందుకు పండగపూట వచ్చి చీవాట్లు తింటావు" అంది నొచ్చుకుంటూ రాజ్యం.

"నో, నో! నువ్వే చూస్తావుగా. రేపు నిజమైన పండుగైనా కావాలి ... లేదా 'ఆశా ... నిరాశేనా...' అని పాడుకుందాం కలిసి. నువ్వింటికి నడు ... చీకటి పడింది" అన్నాడు లేస్తూ.

* * *

మర్నాడు మధ్యాహ్నం పదకొండు గంటలకి పని ముగించుకొని వంటింటి గడపలో వత్తులు చేస్తూ కూర్చుంది బామ్మగారు. అత డొస్తాడని ఆరాటంగా ఎదురు చూస్తూంది రాజ్యం.

అతడొస్తే బామ్మ ఎలా ప్రవర్తిస్తుందోననీ, తను ఎవ్వరి పక్షం మాట్లాడాలోనని తేల్చుకోలేక అందోళన పడిపోతూంది రాజ్యం.

గోపాలం నేరుగా వచ్చి బామ్మగారి కాళ్ళకి వంగి దండం పెట్టి ఎదురుగా ఉన్న స్టూలు లాక్కొని దగ్గిరగా కూర్చున్నాడు. చటుక్కున తలుపు వెనక్కు తప్పుకొంది రాజ్యం.

గుర్రుగా చూసింది బామ్మగారు గోపాలాన్ని.

అదేమీ పట్టించుకోకుండా సంచీలోంచి పెద్ద మిఠాయి పొట్లం తీసి బామ్మగారి పక్క పెట్టి వినయం ఉట్టి పడుతూ చెప్పాడు:

"బామ్మగారూ, మీ ఆశీర్వచనం చాలా గొప్పది సుమండీ. మీ రావేళ నాకు ఉద్యోగం వచ్చి తీరుతుందని చెప్పేరు. వచ్చింది. ఇదంతా మీ చలవే ... నోరు తీపి చేసుకోండి. మీ కిష్టమని పాలకోవా స్పెషల్‌గా ఆర్డరిచ్చి కట్టించి తెచ్చాను." పేకెట్ తీసి చేతిలో పట్టుకొని అందించాడు.

తలుపు వెనక నిలబడి బామ్మగారి హావభావాలు గమనిస్తూంది రాజ్యం — భయం భయంగా.

"ప్చ్... అక్కడ పెట్టు. మడిలో ఉన్నాను" అంది నీలుగుసంత కటువుగా, ముసుగుని విసురుగా బుర్రమీాదికి లాక్కుంటూ బామ్మగారు.

"ఇంకొకళ్ళు కూడా ఉన్నారండోయ్— నా కీ ఉద్యోగం రావడానికి కారకులు" అన్నాడు గోపాలం ఆగి.

'రాజ్యం' అంటాడేమోనని కొరకొరా చూసింది ఆవిడ.

"కొత్త వస్తువు అచ్చిరావడం అంటారుచూడండి అలాంటిదే ఇది. ఆ వేళ కొత్త అవాయి చెప్పులు వేసుకొని శివాలయానికి వెళ్ళాను. అక్కడ నావి మారి పోయి, ఆ తొందరలో ఇంకెవరివో వేసుకొని వెళ్ళి పోయాను. మీ ఇంటి కొస్తున్నప్పుడు కాలు నెప్పి పెడుతోం దేమిటా అని చూస్తే వాటికో దారం! నావి కావని తేలిపోయింది. మీ ఇంటి నుంచి వెళ్ళే టప్పుడు శివాలయానికి వెళ్ళి చూద్దునా ... నావి ఎక్కడ విడిచానో అక్కడే ఉన్నాయి. దారం చెప్పులు విప్పేసి నావి తొడుక్కుని, 'భగవంతుడా! తప్పైపోయింది. పాప , ఎవరివి తొడిగేసుకున్నానో వాళ్ళకి అవి అప్పచెప్పే భారం నీదే నని దండం పెట్టి వెళ్ళిపోయాను. మరి రెండు రోజులకే ఉద్యోగం వచ్చేసింది. అదంతా ఆ దారం చెప్పుల మహిమే" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

బామ్మగారు చటుక్కున ఏదో స్ఫురించిన దానిలా గుమ్మం వైపు చూసింది. గుమ్మంముందు అప్పుం తన చెప్పుల్లాంటివే ... 'పింక్ రంగువి' కొత్త 'అవాయి' చెప్పులు. కళ్ళముందు మంచు తెర విడి నట్లయింది. బోసి నోటితో గొల్లు మని నవ్వేసింది.

"నవ్వకండి ... ఆ చెప్పులతో వెళితేనే నాకు ఉద్యోగం వచ్చిందని నమ్మకం. పాపం, అవి ఎవరివో గానీ వాళ్ళవి వాళ్ళకి దొరికేయో లేదో... నాకు అచ్చొచ్చిన చెప్పులు. ఉద్యోగం దొరికింది మొదలా గుడికెళ్ళి చూస్తున్నాను, ఆ 'దారం' చెప్పుల మనిషి కులబడితే నా కృతజ్ఞత తెలుపుకుందామని ... దొరకదే" అన్నాడు బామ్మగారి నవ్వుతో శ్రుతి కలిపి.

ఎందుకు ఇద్దరు నవ్వుతున్నారో అర్థంకాక తెల్ల బోతూ గదిలోంచి ఇవతలి కొచ్చిన రాజ్యం చెంప్పు పట్టుకుని లాగి, "రా ... రా ... రాజ్యం ... నీకే ముందు మీటాయి" అంటూ సరసమాడుతున్న గోపాలం వైపు, బామ్మగారి వైపు బెరుకుగా చూస్తున్న రాజ్యంతో — "మీారు కబుర్లు చెప్పు కోండి ... నే వెళ్ళి నిన్న చేసిన చేగోడీలు పట్టు కొస్తాను. ఆ తీపితో కలిపి తిందురుగాని" అని లోపలికి నడిచి వెళ్ళుతున్న బామ్మగారిని విస్మయంగా చూస్తూ, అలాగే ఉండిపోయింది రాజ్యం.

"ఎంత చల్లటి కబురు తెచ్చాడు మా తండ్రి! ఎంత బెంగపడ్డాను ఎంత బాధపడ్డాను. బామ్మ... భగవంతుడు చల్లగా చూసి మీా రిద్దరూ ఒకటైతే నా కింకే దిగులూ లేదు" అంటూ సాగిపోతున్న బామ్మని చూసి, "ఏం మంత్రం వేసేవ్?" అని అడిగింది రాజ్యం గోపాలం చెవిలో.

"ఈడూ—జోడూ మంత్రం" అన్నాడు గోపాలం గంభీరంగా.

"అదేమిటి?" చెక్కిట చెయ్యి చేర్చి అడిగింది వింతగా రాజ్యం.

"అదంతే ... నీకూ నాకూ ఈడూ ... మీా బామ్మకీ నాకూ జోడూ ..." అన్నాడు కొంటెగా గోపాలం.

★